పరిసరాలు పరిశుభ్రం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



జీహెచ్ఎంసీ మూసాపేట్ కార్యాలయాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండటంపై మంగళవారం 'పారిశుధ్య నిర్వాహణ ఇదేనా ?' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురించింది. స్పందించిన మూసాపేట్ సర్కిల్ ఏఎంవోహెచ్, ఎస్ఎస్ ఆదేశాలతో ఎస్ఎఫ్ఏ భూపాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. పేరుకు పోయిన వ్యర్థాలను వెంటనే రాంకీ సంస్థ ద్వారా తరలించారు. దీంతో అక్కడ పని చేసే ఉద్యోగులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి)

బస్టాప్ లేక.. బస్సులు ఆపక!

● ప్రయాణికులకు తప్పని తిప్పలు

బాలానగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): బాలానగర్ గుడేన్‌మేట్ ఐడీపీఎల్ చౌరస్తా వద్ద బస్టాప్ లేదు . దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆధార్ కార్డులతో బస్సులో ప్రయాణించేందుకు బస్టాప్‌ల వద్ద వేచి ఉంటున్నారు. అప్పటికే పై స్టాప్ నుంచి వస్తున్న బస్సులు ఫుల్‌గా ఉంటున్నాయి. దీంతో చౌరస్తా స్టాప్ వద్ద ఆపకుండానే పోనిస్తున్నారు. ఒకవేళ ఆపాల్సి వస్తే.. బస్టాప్‌కు దూరంలో నిలుపుతున్నారు. దీంతో ప్రయాణికులు బసెక్కుదామని పరుగు తీస్తున్నారు. ఆపై ఎండ.. దంచికొడుతోంది. దీంతో వారి ఇబ్బందులు తీవ్రంగా మారాయి. ఇప్పటికైనా సర్వీసుల సంఖ్య పెంచాలని మహిళలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.





ఐడీపీఎల్ చౌరస్తా వద్ద ఎండలో బస్సు కోసం వేచి చేస్తున్న ప్రయాణికులు, ఆగని బస్సు వెనక పరుగులు తీస్తున్న జనం



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీకి చెందిన హైదర్‌నగర్‌వాసులు

చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పండి?

● ఎమ్మెల్యే మాధవరం

● కాంగ్రెస్ పాలనతో విసుగెత్తడంతోనే ప్రజలు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారు ● గులాబీ పార్టీలోకి పలువురి చేరికలు

కూకట్‌పల్లి, మార్చ్, 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన హైదర్‌నగర్ కాంగ్రెస్ నాయకులు.. ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్‌కార్డులు.. ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామంటూ బూటకపు హామీలు ఇవ్వడంతో ప్రజలు ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతూ ఉన్నారన్నారు. ఒక్కరికైనా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా పింఛన్‌లు ఎవరికైనా ఇస్తున్నారా అని అడిగారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో అభివృద్ధి జరగదని కేవలం బీఆర్ఎస్‌తోనే ఇది సాధ్యమన్నారు. అందుకే ప్రజలు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన రాజేశ్, నాగరాజు, నగేష్, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, దొరబాబు, రవళి, దుర్గాభవానీతో పాటు పలువురు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకుంటాం

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సీఎం రిలీఫ్ ఫడ్ ద్వారా ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల 16 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అవినాష్ మహంతి

హాస్టల్స్‌లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాల నిర్వహణలో భద్రతతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిర్వాహకులు ప్రాధాన్యతనివ్వాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. బుధవారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో హాస్టల్స్ నిర్వాహకులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. వసతి గృహాల ప్రాంగణాల్లో భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాలతో పాటు అగ్నిమాపక భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలో సుమారు 4 వేల వరకు ప్రైవేట్ హాస్టల్స్ ఉన్నాయని, వాటి నిర్వాహకులందరూ ప్రభుత్వ నిబంధనలు, పోలీసుల సూచనలకు అనుగుణంగా నిర్వహణ ఉండేలా చూసుకోవాలన్నారు. రెండు దశాబ్దాలుగా సైబరాబాద్ ప్రాంతం ఐటీ రంగానికి ప్రధాన కేంద్రంగా మారిందన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడ ఎక్కువగా నివాసం ఉంటున్నారన్నారు. సమావేశానికి 225 మంది హాస్టల్స్ నిర్వాహకులు హాజరుకాగా, వీరికి ముఖ్యంగా రికార్డులను సమగ్రంగా నిర్వహించడంతో పాటు గుర్తింపు పత్రాలను, ఇతర వివరాలను తీసుకున్న తర్వాతే అడ్మిషన్లు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావ్ భూపాల్, ఎస్‌సీఎస్ ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ మమత, బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, మాదాపూర్ డీసీపీ డాక్టర్ జి.వినీత్, ఎస్‌టీ డీసీపీ బిసాయిశ్రీ, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణంతో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం ఎన్నిక ఏకగ్రీవం

అల్లాపూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ కాలనీ సంక్షేమ సంఘానికి మార్చి 23న ఎన్నికలు జరగాల్సి ఉండగా, నామినేషన్ల పర్వం ముగిసే సరికి ఒకే ఒక్క ప్యానెల్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయటంతో ఎన్నిక ఏకగ్రీవమైందని సంక్షేమ సంఘం ప్రతినిధి, ఎన్నికల నిర్వాహకుడు ఏ.విఠలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 1200 పైచిలుకు సభ్యులు ఉన్న ఈ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నిక జరగటం విశేషం అని, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ప్యానెల్‌లో అధ్యక్షుడిగా కృష్ణారావు, ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, జాయింట్ సెక్రటరీ విష్ణువర్ధన్, కోశాధికారిగా శ్రీలతా ఉన్నారు.

హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో డిజిటల్ లిటరసీ

హైదర్‌నగర్,మార్చి12(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం డిజిటల్ లిటరసీ కార్యక్రమాన్ని వివేకానందనగర్‌లోని వడ్డేపల్లి కమలమ్మ సీనియర్ సిటిజన్స్ భవనంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఫెడరేషన్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ డి.రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహించగా హెల్పేజ్ ఇండియా కోఆర్డినేటర్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ పులిశ్యామ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల సైబర్ నేరాలు, సైబర్ మోసాలకు గురికాకుండా సీనియర్ సిటిజన్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కేపీ చాప్టర్ జీఎస్ శర్మ, కార్యదర్శి వేదమూర్తి, కోశాధికారి పుల్లారెడ్డి, ఆర్డీడీ ప్రిన్సిపాల్ దుర్గారాణి, సీనియర్ సిటిజన్స్ సమావేశంలో పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో చైన్‌స్నాచింగ్

హైదర్‌నగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మహిళ వెనుక నుంచి ఇంట్లోకి ప్రవేశించి మెడలోని చైన్ లాక్కెళ్లిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ ఈడబ్ల్యూఎస్ 998లో నివాసం ఉండే అంజలి బుధవారం ఉదయం ఇంటి ముందు శుభ్రం చేసి ముగ్గు వేసేందుకు బయటకు వచ్చింది. ఈ సమయంలో మంకీక్యాప్ పెట్టుకొని అక్కడకు వచ్చిన యువకుడు దాహంగా ఉంది మంచినీళ్లు ఇవ్వాల్సిందిగా ఆమెను కోరాడు. నీళ్ల తెచ్చేందుకు ఆమె ఇంట్లోకి వెళ్లగానే ఆమె వెనుకే ఇంట్లోకి వెళ్లి మెడలోని గొలుసు లాక్కొని పరారయ్యాడు. ఆమె వెంబడించినా ఫలితం లేకపోవడంతో కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీసీ కెమెరాల్లో నమోదైన చిత్రం ఆధారంగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆనందాల రంగులకేళి.. హోలీ

బాలానగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): హోలీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాంతాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించే భాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.



రంగులు విక్రయిస్తున్న చిరు వ్యాపారులు

అప్పటి నుంచే వేడుకలు

హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది. పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్‌లో హోలీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోలీ నిర్వహిస్తారు.

బంధుత్వాలను, స్నేహాలను..

హోలీ రోజున రంగులు పూసుకోవడంతో బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేస్తుంది. హిందూ పురాణాల ప్రకారం కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులు, రంగులతో ఈ ఉత్సావాన్ని జరుపుకున్నట్లు పెద్దలు చెబుతారు. ఇలా రంగులు, పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వలన స్నేహబంధాలు, ప్రేమ, సౌభాగ్యాలు పెరుగుతాయని చాలా మంది నమ్మకం.

జాగ్రత్తలు అవసరం..

అయితే ఈ రంగుల పండుగలో వినోదాలతో పాటు ఆనందమయ హోలీ జరుపుకోవాలంటే కొన్ని విషయాల్లో జాగ్రత్తలతో పాటు అప్రమత్తత అవసరమని వైద్యులు చెబుతున్నారు. రంగులు పర్మినెంట్‌గా ఉండాలని కొందరు రంగులకు బదులుగా కెమికల్ కలర్స్ వాడు తుండడంతో చర్మ, జుట్టు, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వాటి విషయంలో జాగ్రలు అవసరమని వైద్యులు చెబుతున్నారు

వరుస సెలవులు వస్తుండడంతో ఊర్లకు ప్లానింగ్..

ఈ నెల 14 హోలీ సందర్భంగా సెలవు దినం కావ డం మరుసటి రోజు శనివారం ఆదివారం కావడంతో హోలీతో పాటు మూడు రోజులు తమ సొంత ఊర్లలో ఆనందగా గడిపేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో బస్సులు, రైళ్లకు టికెట్లకు రద్దీ పెరిగింది. మరి కొందరు సొంత వాహనాల ద్వార ఊర్లకు సిద్దమౌతుంటే మరి కొందరు ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకుని ఊర్లకు వెళ్లేందుకు సిద్ధ పడుతున్నారు.

ఇలా చేస్తే మంచిది..

1. ఈ వేడుకల్లో నీటిలో కరిగిపోయే రంగులను వాడితే మంచిది. పర్మినెంట్ కలర్స్‌లో డైస్ వినియోగం ఎక్కువగా ఉన్నందున రియాక్షన్, ఇన్‌ఫెక్షన్, ఎలర్జీ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.
2. రంగులు కళ్లు, నోరు, ముక్కు, చెవులలో పడకుండా జాగ్రత్త పడడం మంచిది.
3. రంగుల వలన ఎలర్జీ వస్తే వెంటనే రంగులను నీటితో కడిగి, మాయిశ్చరైజర్ క్రీమ్ లేదా కొబ్బరి నూనెను రాసుకోవాలి.
4. జుట్టుపై రంగు పడకుండా కప్పెసు కోవాలి. ఒక వేళ రంగులు పడితే జట్టు చిట్లి పోవడం, ఊడి పోయే ప్రమాదం ఉంది కాబట్టి హోలీ ఆడిన అనంతరం షాంపూతో, గానీ కోడి గుడ్డుతో గానీ తలంటుకుని మంచి కండిషనర్‌ను వాడాలి.



మార్కెట్‌లో అమ్మకానికి రంగులు

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బాలానగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ చరబండ రాజు కాలనీ కమ్యూనిటీ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఘనంగా జరిగాయి. బాలానగర్ డివిజన్‌కు చెందిన ముదిరాజ్ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం బుధవారం జరిగింది. మహిళా విభాగం అధ్యక్షురాలు స్వాతి, తులసి, సుజాత, సుమలత నేతృత్వంలో మహిళలు ఆటాపాటలతో హోరెత్తించారు. అనంతరం పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో పి. స్వాతి, భాగ్య, పవిత్ర, మమత, సునీత, రాములమ్మ, చిట్టెమ్మ, పి. లక్ష్మి, మంగమ్మ, పి. చిట్టెమ్మ, అనిత, శిరీష, తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో ముదిరాజ్ సంఘం అధ్యక్షురాలు స్వాతితో సంఘం సభ్యులు

ఆలయాలపై దాడులు సహించబోం : బీజేపీ

బాలానగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆలయాలపై దాడులను ఇకపై సహించబోమని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు హెచ్చరించారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లోని శ్రీ రామలింగేశ్వర్ ఆలయంలో శివలింగానికి జరిగిన అవమానం, అపవిత్రం చేసినందుకు గాను మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు పద్మయ్యతో కలిసి ఆయన శివలింగానికి అభిషేకం చేశారు. ఆపై పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుండగలు పాదరక్షలతో ఆలయంలోకి చొరబడి స్వామిని అపవిత్రం చేశారని, ఆభరణాలను సైతం దొంగిలించుకు వెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో హిందూ ఆలయాలకు రక్షణ లేకుండా పోయిందని మండి పడ్డారు. మొన్న సికింద్రాబాద్ ముత్యాలమ్మగుడి, నిన్న శివాలయం సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే హిందువులంతా సంఘటితం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇలాంటి దాడుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తే హిందువుల ఆగ్రహావేశాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నందనందివాకర్, పద్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌రెడ్డి, వేణు, గోపాల్, పలువురు హిందు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న కాంతారావు

ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామనడం హర్షణీయం



కంచి మహేందర్

ఫతేనగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిధులు కేటాయిస్తానని చెప్పడం హర్షణీయమని ఫతేనగర్ డివిజన్ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రసాద్ పథకం కింద అమ్మవారి ఆలయంలో రూ. 4.21 కోట్లతో 3 అంతస్తుల అన్నదాన భవనాన్ని అభివృద్ధి చేస్తామని కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఎక్స్‌లో పోస్టు చేయడం భక్తులకు బీజేపీ ప్రభుత్వంపై మరింత నమ్మకాన్ని పెంచిందన్నారు. ఇప్పటికే లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారని, ఆలయ అభివృద్ధి పనులు పూర్తయితే భక్తుల్లో ఆధ్యాత్మికత మరింత పెరుగుతుందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రైస్తవుల శ్మశాన వాటిక అభివృద్ధికి రూ. 20 లక్షలు

ఓల్డుబోయినపల్లి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): క్రైస్తవుల శ్మశాన వాటిక అభివృద్ధికి రూ. 20 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేయడంపై క్రైస్తవ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కార్పొరేటర్‌ను ముద్దం నర్సింహయాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి వారు కృతజ్ఞతలు తెలియజేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ యాదవ్ మాట్లాడుతూ ఓల్డుబోయిన పల్లి డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారావు అందజేస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. ఆయన చొరవతోనే శ్మశాన వాటికకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, పాస్టర్లు డా. ఏ సుధాకర్, జాన్ విక్టర్ సేలం, డి. సుధాకర్, శాంతిరత్నరాజు, కే. పీటర్, ఎం. దాసు, అనిల్‌కుమార్, కరుణాకర్, కవిత, జయరాజు, విల్సన్, సీవెన్, దేవసాయం పాల్గొన్నారు.



కార్పొరేటర్ నర్సింహయాదవ్‌ను ప్రత్యేక ప్రార్థనలతో ఆశీర్వదిస్తున్న క్రైస్తవ పెద్దలు

పోస్టుల భర్తీ హర్షణీయం

కేపీ హెచ్‌బీకాలనీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అధ్యాపక పోస్టుల భర్తీ చేయడం సంతోషంగా ఉందని కూకట్‌పల్లి న్యూ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకటయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నాణ్యమైన విద్యే ప్రధాన కారణం అని, విద్యా ప్రమాణాలపై ఆ దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

● హీరా మార్ట్ సీజ్..

మూసాపేట్ సర్కిల్ బాలాజీనగర్‌లోని హీరా మార్ట్‌ను మంగళవారం సీజ్ చేశారు. మూడేళ్లుగా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించకుండా ఉండటంతో డీసీ వంశీకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చారు. నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో ఏఎంసీ టికే ప్రభాకర్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ సత్యరాజ్ సీజ్ చేశారు. ఐదు ప్రాపర్టీలకు గాను ఇద్దరు రూ.17లక్షలు చెల్లించడంతో ఓపెన్ చేశారు. మూడు ప్రాపర్టీలు సీజ్ చేశామన్నారు.



- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి).



ప్రత్యేక పూజలో భక్తులు

పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని శ్రీ విజయదుర్గ రామలింగేశ్వర స్వామివార్ల దేవాలయ ప్రాంగణంలో మంగళవారం పంచముఖ అంజనేయ స్వామి, దక్షిణమూర్తి స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు. అఖిల భారత హనుమదీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధనకు ఐదువేలకు పైగా హాజరైనట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామస్వామి, కేఎస్ రామారావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు స్వామివార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అతిథులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ చైర్మన్ విజయకుమార్ చౌదరి, అధ్యక్షులు శ్రీరాం, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సోమేష్, సీహెచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసం.. పోగొట్టుకున్న నగదు రూ.36,274

అల్లాపూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఓటీపీ లేకుండానే క్రెడిట్ కార్డు నుంచి డెబిట్ అయిన సంఘటన అల్లాపూర్ పీ.ఎస్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్‌లో నారికేలపు అనూష నివాసం ఉంటున్నారు. ఇటీవల క్రెడిట్ కార్డు తీసుకున్నారు. గత నెల 26న మధ్యాహ్నం ఒంటిగంటకు తన కార్డు నుంచి రూ.36,274 డెబిట్ అయ్యాయి. అసలు ఓటీపీ కూడా లేకుండా డెబిట్ అయింది. గుర్తు తెలియని వ్యక్తి తనను ఆన్‌లైన్‌లో మోసం చేశాడని, 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కూడా మంగళవారం రాత్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేస్తుండగా..

● వృద్ధుడి ఆత్మహత్య ● బాలానగర్ పీఎస్ పరిధిలో ఘటన

బాలానగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మనస్తాపానికి గురైన వృద్ధుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి రాజుకాలనీలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ టి. నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం ..గుజ్జుల కేశవరావుకు(65)కు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు గుజ్జుల సతీష్‌కుమార్ ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. కొన్ని ఏళ్ల క్రితం ప్రైవేటు కంపెనీలో పని చేస్తుండగా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనలో తండ్రి కేశవరావు పాక్షికంగా కంటి చూపు కోల్పోయాడు. ఇటీవల మెహదీపట్నం సరోజిని ఆసుపత్రికి తీసుకు వెళ్లి ఆపరేషన్ చేయించారు. మరి కొన్ని రోజుల తరువాత పక్షవాతానికి గురై చూపు పూర్తిగా పోయింది. మనో వేదనకు గురి అవుతూ భార్యతో తన బాధను చెప్పుకుంటూ ఉండేవాడు. తండ్రి బాధను చూడలేక మరోసారి సరోజిని ఆసుపత్రి వైద్యులకు చూపించగా రెండవ కన్ను ఆపరేషన్ చేస్తే 25 శాతం చూపు రావచ్చని వైద్యులు సలహా ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ చేయిద్దామనుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం సతీష్ డ్యూటీకి వెళ్ళి పోయాడు. భార్య కూడా పని మీద బయటకు వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేరని భావించిన ఆయన సాయంత్రం 5 గంటల సమయంలో ప్లాస్టిక్ తాడుతో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బయటి నుంచి వచ్చిన భార్య.. భర్త ఎంతకు తలుపు తీయక పోవడం కిటికీ లోంచి చూసింది. ఫ్యానుకు విగతజీవిగా వేలాడుతూ కనిపించాడు. ఆమె రోదిస్తూనే కుమారుడికి సమాచారం అందించింది. ఇంటికి చేరుకున్న అతను బాలానగర్ పోలీసులకు సమాచారం అందిచాడు. సతీస్ ఫిర్యాదు మేరకు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కనుల పండువగా స్వామి, అమ్మవార్ల ఊరేగింపు



గరుడవాహనంపై ఊరేగుతున్న అమ్మవారు

ఖైల్‌కాలనీ, మార్చి12(ఆంధ్రజ్యోతి): సుగంధపుష్పాలతో అలంకరించిన వాహనంపై లక్ష్మీ సమేత నృసింహస్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కనుల పండువగా జరిగింది. భెల్ టౌన్‌షిప్‌లోగల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో వైభవంగా జరుగుతున్న శ్రీమహాలక్ష్మి హోమంలో భాగంగా బుధవారం దేవాలయ ప్రధాన అర్చకుడు భార్గవ్‌స్వామి పర్యవేక్షణలో విశేషపూజలు నిర్వహించారు. స్వామివారి సహ్రసకమలములతో అర్చన, మంత్రహోమం, మహాలక్ష్మి మూలమంత్రహోమం, సామూహిక కుంకుమార్చన చేశారు. సాయంత్రం విష్ణు సహస్రనామపారాయణం, మహాలక్ష్మి మూలమంత్రహోమం వాహనసేవ నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో దేవాలయ కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



అంజిరెడ్డితో బీజేపీ వివేకానందనగర్ డివిజన్ నాయకులు

గోదావరి అంజిరెడ్డికి అభినందనలు

హైదర్‌నగర్, మార్చి12 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డికి నేతలు అభినందనలు తెలిపారు. కరీంనగర్ - నిజామాబాద్ -ఆదిలాబాద్-మెదక్ ఎమ్మెల్సీగా గోదావరి ఇటీవల విజయం సాధించారు. ఆ మేరకు బుధవారం వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.శంశీరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కలిసి అంజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరియాదవ్, రెప్పన్‌రాజు, భాస్కర్‌రెడ్డి, తిమ్మయ్య, లక్ష్మణ్, మల్లికార్జునరెడ్డి, జయశ్రీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మిర్యాల రాఘవరావు

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దాం

మియాపూర్, మార్చి12 (ఆంధ్రజ్యోతి): బిల్డర్లు అనుమతుల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి అందరూ సమాయత్తం కావాలని అసోసియేషన్ చైర్మన్ మిర్యాల రాఘవరావు, అధ్యక్షుడు రాజారెడ్డి అన్నారు. మియాపూర్‌లోని ఓ హోటల్‌లో గ్రేటర్ వెస్ట్‌సిటీ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజిస్ట్రార్ చిట్టిమల్ల అశోక్‌కుమార్, రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ విజయభాస్కర్‌రావు, మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ మధుబాబు, శ్రీటీఎంటీ మార్కెటింగ్ హెడ్ రాజీవ్‌తో కలిసి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్‌ఆర్‌ఎస్ క్లియరెన్స్ అందులోని సాధక బాధలు గురించి వివరించామన్నారు. అనంతరం అతిథులను అసోసియేషన్ సభ్యులు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సుమారు 125 మంది బిల్డర్స్ పాల్గొన్నారు.



కార్పొరేటర్ శ్రీకాంత్‌కు వినతి పత్రం ఇస్తున్న అపార్ట్‌మెంట్ వాసులు

సమస్యలను పరిష్కరిస్తాం : కార్పొరేటర్

మియాపూర్, మార్చి12 (ఆంధ్రజ్యోతి): ప్రతీ సమస్యను పరిష్కరిచడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తిచేస్తామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. బుధవారం స్థానిక సమస్యలపై మియాపూర్ ఎఫ్‌సీఐ కాలనీలోని హారిక టవర్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, హారిక టవర్స్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ సభ్యులు మూర్తి, పార్థ, శివ, నరేంద్ర, నవీన్, సాయికిరణ్, సీతారామశాస్త్రీ, చంద్రశేఖర్, నరసింహమూర్తి, రమేష్, శ్రీకాంత్, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

రేపు తుల్జాభవానీ ఆలయంలో విశేష పూజలు

గచ్చిబౌలి, మార్చి 12, (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి తారానగర్‌లోని తుల్జాభవానీ ఆలయంలో ఈనెల 14న శుద్ధ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆరోజు లలిత సాహస్రనామ స్తోత్ర పారాయణం, విశేష పూజలు చేస్తారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ నిర్వహణాధికారి వివరించారు. వివరాలకు తనను సంప్రదించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నేడు ప్రత్యేక పూజలు

చందానగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి స్వామివారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విశేష పూజలు, హోమం, పంచామృతాభిషేకాలు, అర్చనలు స్వామి కల్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి, అర్చకబృందం, కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

ఆలయాలకు రక్షణ లేకుండా పోయింది..

బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కాంతారావు

బాలానగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆలయాలపై దాడులను ఇకపై సహించబోమని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు హెచ్చరించారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లోని శ్రీ రామలింగేశ్వర్ ఆలయంలో శివలింగానికి జరిగిన అవమానం, అపవిత్రం చేసినందుకు గాను మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు పద్మయ్యతో కలిసి ఆయన శివలింగానికి అభిషేకం చేశారు. ఆపై పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుండగలు పాదరక్షలతో ఆలయంలోకి చొరబడి స్వామిని అపవిత్రం చేశారని, ఆభరణాలను సైతం దొంగిలించుకు వెళ్ళడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో హిందూ ఆలయాలకు రక్షణ లేకుండా పోయిందని మండి పడ్డారు. మొన్న సికింద్రాబాద్ ముత్యాలమ్మగుడి, నిన్న శివాలయం సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే హిందువులంతా సంఘటితం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇలాంటి దాడుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తే హిందువుల ఆగ్రహావేశాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నందనం దివాకర్, పద్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌రెడ్డి, వేణు, గోపాల్, పలువురు హిందు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- బంజారాలతోపాటు ప్రజలు సిద్ధం
- సంబురాలకు ప్రత్యేక ఏర్పాట్లు
- రంగుల దుకాణాల వద్ద సందడి
- జనంతో కిటకిటలాడుతున్న ప్రధానకూడళ్లు, దారులు
- ఎల్లుండే పండుగ



విక్రయానికి సిద్ధం చేసిన రంగులు

హోలీ .. రంగులకేళి

హోలీ రంగులకేళి అన్నట్లుగా.. రంగుల చల్లుకునే పండుగకు బంజారాలతో పాటు సాధారణ ప్రజానీకం సిద్ధమయ్యారు. ఆనందడోలికల్లో మునిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సంబరాలకు ప్రత్యేక ప్రాంతాలను సిద్ధం చేస్తున్నారు. రెయిన్ డ్యాన్స్ చేసేందుకు యువత సన్నద్ధమవుతున్నారు. శుద్ధ పౌర్ణమి (ఈనెల 14న) నాడు జరుపుకొనే పండుగ హోలీ .. ఈ సందర్భంగా కథనం..

ఖైల్‌కాలనీ, మార్చి12(ఆంధ్రజ్యోతి): రంగుల విక్రయాల కేంద్రాలు పెద్ద సంఖ్యలో ఏర్పాటయ్యాయి. నిర్వాహకులు రకరకాల రంగులను అందుబాటులో ఉంచారు. షాపులు కూడా కలర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాయి. వినియోగదారులను ఆకర్షించేందుకు విద్యుత్ కాంతులతో అలకరిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతాలు వారితో సందడి కనిపిస్తోంది. ప్రధాన కూడళ్లు, చౌరస్తాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. అలాగే పలురకాల మిఠాయిలు కూడా అందుబాటులో ఉంచారు.

● కాముని పున్నమిగా పిలవబడే రంగేళి పండుగను దేశవ్యాప్తంగా జరుపుకోవడం దాని ప్రాముఖ్యత తెలుపుతోంది. ఒకప్పుడు దేశంలోని ఉత్తరాది రాష్ట్రాల్లో మాత్రమే జరుపుకొనే పండుగ నేడు దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నారు. భిన్న సంస్కృతులు, విభిన్న ప్రాంతాల ప్రజలు నివాసముంటున్న మహానగరంలో అందరూ కలిసికట్టుగా జరుపుకొనే పండుగల్లో ఇది కూడా ఒకటి. పూర్వం వసంతోత్సవం(హోలీ)గా జరుపుకోగా.. నేడు హోలీగా ప్రాచుర్యం పొందిదని చరిత్రలో ఉంది.

కాముని దహనంతో ఆరంభం...

హోలీ పండుగ ముందు రోజు కామదహనం జరుపుకోవడంతో పండుగ ఆరంభమవుతుంది. మనిషిలోని రాగద్వేషాలను దహనం చేసి, స్వచ్ఛతకు ప్రతీకలైన రంగుల ద్వారా వాటిని తొలగించడం దాని పరమార్థమని పురాణాలు పేర్కొంటున్నాయి. గతంలో వారం రోజుల పాటు ఘనంగా జరుపుకొనే హోలీ వేడుకలు నేడు రెండు రోజుకే పరిమితమయ్యాయి. అయినప్పటికీ పల్లెల్లో నేటికీ సంప్రదాయబద్ధంగా కామదహనం చేసి, సహజ సిద్ధమైన రంగులతో హోలీని జరుపుకొంటున్నారు.

● ఆనందాన్ని పంచే హోలీ వేడుకలు కేవలం భారత దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఘనంగా జరుపుకొంటున్నారు. ప్రవాస భారతీయులు ఒక్క చోటుకు చేరుకుని ఉత్సాహంగా వేడుకను అక్కడి పరిస్థితి, వాతావరణం మార్పులకనుగుణంగా జరుపుకొంటుండగా మనదేశంలో మాత్రం సిద్ధాంత పరంగా ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. ప్రపంచ దేశాల్లోని చైనా, జపాన్, రష్యా, జర్మనీ, రోమ్, ఇంగ్లాండ్, బెల్జియమ్, అమెరికా, శ్రీలంక, పోలాండ్, స్వీడన్, బర్మా, మలేషియా, సింగపూర్, మారిషస్, కౌలాలంపూర్ తదితర దేశాల్లో సైతం ఈ పండుగను జరుపుకొంటున్నారు.



మిఠాయి విక్రయ దుకాణం

ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేస్తుండగా..

- వృద్ధుడి ఆత్మహత్య
- బాలానగర్ పీఎస్ పరిధిలో ఘటన



కేశవరావు(ఫైల్)

బాలానగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మనస్తాపానికి గురైన వృద్ధుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి రాజుకాలనీలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ టి. నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం ...గుజ్జుల కేశవరావుకు(65)కు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు గుజ్జుల సతీష్‌కుమార్ ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. కొన్ని ఏళ్ల క్రితం ప్రైవేటు కంపెనీలో పని చేస్తుండగా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనలో తండ్రి కేశవరావు పాక్షికంగా కంటి చూపు కోల్పోయాడు. ఇటీవల మెహదీపట్నం సరోజిని ఆసుపత్రికి తీసుకు వెళ్లి ఆపరేషన్ చేయించారు. మరి కొన్ని రోజుల తరువాత పక్షవాతానికి గురై చూపు పూర్తిగా పోయింది. మనో వేదనకు గురి అవుతూ భార్యతో తన బాధను చెప్పుకుంటూ ఉండేవాడు. తండ్రి బాధను చూడలేక మరోసారి సరోజిని ఆసుపత్రి వైద్యులకు చూపించగా రెండవ కన్ను ఆపరేషన్ చేస్తే 25 శాతం చూపు రావచ్చని వైద్యులు సలహా ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ చేయిద్దామనుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం సతీష్ డ్యూటీకి వెళ్ళి పోయాడు. భార్య కూడా పని మీద బయటకు వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేరని భావించిన ఆయన సాయంత్రం 5 గంటల సమయంలో ప్లాస్టిక్ తాడుతో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బయటి నుంచి వచ్చిన భార్య.. భర్త ఎంతకు తలుపు తీయక పోవడం కిటికీ లోంచి చూసింది. ఫ్యానుకు విగతజీవిగా వేలాడుతూ కనిపించాడు. ఆమె రోదిస్తూనే కుమారుడికి సమాచారం అందించింది. ఇంటికి చేరుకున్న అతను బాలానగర్ పోలీసులకు సమాచారం అందిచాడు. సతీస్ ఫిర్యాదు మేరకు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ శిఖరానికి మహాకుంభాభిషేకం



కుంభాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



హాజరైన భక్తులు


ఖైల్‌కాలనీ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కంచికామాక్షి అమ్మవారి ఆలయ శిఖరానికి సహస్రకలశాలతో నిర్వహించిన కుంభాభిషేకం వైభవంగా జరిగింది. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల విరాట్ విశ్వకర్మ దేవాలయంలో గల కంచికామాక్షి అమ్మవారి అంతరాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న ఆలయ పుష్కర బ్రహ్మోత్సవాలు.. శిఖర కుంభాభిషేకం, మహాపూర్ణాహుతితో బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిత్యపూజలు, అభిషేకాలు, విశేషహోమాలు, అర్చన నిర్వహించారు.సుప్రభాత స్వస్తిపారాయణం, యాగశాల నిత్యవీధి, మూలమంత్రహోమం, రుద్రహోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. మేళతాళాల నడుమ కుంభాభిషేకాన్ని నిర్వహించారు.

ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



ప్రత్యేక పూజలో భక్తులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని శ్రీ విజయదుర్గ రామలింగేశ్వర స్వామివార్ల దేవాలయ ప్రాంగణంలో మంగళవారం పంచముఖ ఆంజనేయ స్వామి, దక్షిణమూర్తి స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు. అఖిల భారత హనుమదీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధనకు ఐదువేలకు పైగా హాజరైనట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామస్వామి, కేఎస్ రామారావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు స్వామివార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అతిథులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ చైర్మన్ విజయకుమార్ చౌదరి, అధ్యక్షులు శ్రీరాం, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సోమేష్, సీహెచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.



భానుడి భగభగలు

- ఈనెలలోనే ఠారెత్తిస్తున్న సూరీడు
- అల్లాడిపోతున్న ప్రయాణికులు, పాదచారులు
- నిత్యం రద్దీగా.. గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, కొండాపూర్ ఇతర ప్రాంతాలు
- ఈ ఏరియాల్లో నీటి సాకర్యం ఏది?
- చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి



ఎండలో వేచి ఉన్న ప్రయాణికులు

రాయదుర్గం,మార్చి12(ఆంధ్రజ్యోతి): వేసవి కాలం రాకముందే నగరంలో ఎండలు మండిపోతున్నాయి. దీంతో బాటసారులు, ద్విచక్ర వాహన దారులు, ప్రయాణికులు దాహంతో అల్లాడిపోతున్నారు. ఎక్కడ నీరు దొరకగా ఇబ్బందులు పడుతున్నారు. పబ్లిక్ ట్రాన్స్ పోర్టులో ప్రయాణించే వారికి మండే ఎండలతో గొంతు తడి ఆరిపోతుంది. అయితే ఈ సారి ఎండలు కాస్త ముందుగానే మండిపోతుండటంతో చలివేంద్రాల ఇంకా ఏర్పాటు చేయలేదు. దీంతో ఆటోలు, బస్సుల్లో , ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు తాగేందుకు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, రాయదుర్గం, నానక్‌రాంగూడ, టెలికాంనగర్, దాబా సర్కిల్, కొండాపూర్, బొటానికల్ గార్డెన్ వంటి నిత్యం ప్రయాణికులు, పాదచారులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛంద సంస్థలు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు మొదలు



పెరుగుతున్న ఎండలతో బయటకు వెళ్లాలంటేనే భయమేస్తుంది. ప్రయాణాలు చేసేటప్పుడు వెంట తీసుకువెళ్లిన నీరు అయిపోవడం, ఒకవేళ ఉన్న నీరు వేడిఎక్కడంతో తాగేందుకు నీరు దొరకకగా ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు ఏడుస్తుండటంతో తల్లులు వారిని బుజ్జగించడానికి తంటాలు పడాల్సి వస్తున్నది. చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి.

-రమేష్‌గౌడ్, మధురానగర్

తాగునీటి సాకర్యం కల్పించాలి

వేసవిని దృష్ట్యా జీహెచ్ఎంసీ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలు, రహదారుల పక్కన తాగునీటి వసతి కల్పించాలి. ముఖ్యంగా పాదచారుల్లో వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.

-మల్లేష్, నానక్‌రాంగూడ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అవినాష్ మహంతి

హాస్టల్స్‌లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాల నిర్వహణలో భద్రతతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిర్వాహకులు ప్రాధాన్యతనివ్వాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. బుధవారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో హాస్టల్స్ నిర్వాహకులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. వసతి గృహాల ప్రాంగణాల్లో భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాలతో పాటు అగ్నిమాపక భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలో సుమారు 4 వేల వరకు ప్రైవేట్ హాస్టల్స్ ఉన్నాయని, వాటి నిర్వాహకులందరూ ప్రభుత్వ నిబంధనలు, పోలీసుల సూచనలకు అనుగుణంగా నిర్వహణ ఉండేలా చూసుకోవాలన్నారు. రెండు దశాబ్దాలుగా సైబరాబాద్ ప్రాంతం ఐటీ రంగానికి ప్రధాన కేంద్రంగా మారిందన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడ ఎక్కువగా నివాసం ఉంటున్నారన్నారు. సమావేశానికి 225 మంది హాస్టల్స్ నిర్వాహకులు హాజరుకాగా, వీరికి ముఖ్యంగా రికార్డులను సమగ్రంగా నిర్వహించడంతో పాటు గుర్తింపు పత్రాలను, ఇతర వివరాలను తీసుకున్న తర్వాతే అడ్మిషన్లు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావ్ భూపాల్, ఎస్‌సీఎస్ ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ మమత, బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, మాదాపూర్ డీసీపీ డాక్టర్ జి.వినీత్, ఎస్‌బీ డీసీపీ బి.సాయిశ్రీ, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణంతో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారురాలికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు గొప్పవరం : ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రజాక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పేర్కొన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీకి చెందిన షాహిద బేగంకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్(సీఎంఆర్‌ఎఫ్) కు దరఖాస్తు చేసుకోగా రూ. 2లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఆ మేరకు చెక్కును బుధవారం బాధితురాలు షాహిదాబేగంకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.డీ. ఇబ్రహీం, మహమ్మద్ బేగ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఘనంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, మార్చి12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ సాయినగర్ వెస్ట్‌లోని ఎర్ర పోచమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, రాజేష్‌చంద్ర, శ్రీనివాస్, సంతోష్, ఉమేష్. రామరాజు, రాము, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భరతసింహారెడ్డి

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

● మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి

పేట్‌బషీరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఆలయాల అభివృద్ధితో ప్రశాంతత లభిస్తుందని మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని రాఘవేంద్రకాలనీ పంచలోహ అయ్యప్పస్వామి ప్రథమ వార్షికోత్సవం గత రెండు రోజులుగా వైభవంగా జరుగుతోంది. బుధవారం జరిగిన పూజల్లో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, చంద్రమౌళి, శ్రీకాంత్, బాలరాజ్, నారాయణ, రాములుగౌడ్, నరేందర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో..

జీడిమెట్ల డివిజన్ లక్ష్మీగంగా ఎన్‌క్లేవ్‌లో కాలనీ వాసులను కలిసి వారి సమస్యలను భరతసింహారెడ్డి బుధవారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, హరిదాస్, సతీష్, కృష్ణ, వేణుగోపాల్, ఏవీఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయం వద్ద పహారాగా ఉన్న పోలీసులు

గాంధీనగర్‌లో పోలీసుల పహారా

పేట్‌బషీరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ శ్రీరామలింగేశ్వర ఆంజనేయ స్వామి ఆలయం వద్ద రెండు రోజుల నుంచి పోలీసు పహారా నడుస్తుంది. ఇటీవల ఆలయంలో చోరీ జరిగిన విషయం విదితమే. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంగళవారం ఆలయం సమీపంలో రాకపోకలు సాగించకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు ముందస్తుగా పహారాను ఏర్పాటు చేశారు.



హెచ్చరిక బోర్డులున్నప్పటికీ చెత్తను వేసిన దృశ్యం

రహదారులపై చెత్త

పేట్ బషీరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని పారిశ్రామికవాడలో చెత్త రహదారులపై దర్శనమిస్తుంది. ఆ ప్రాంతాల్లో చెత్తను వేయొద్దని, చెత్త వేస్తే రూ.10 వేల జరిమానా విధిస్తామని ఐలా అధికారులు బోర్డులు పెట్టినా పట్టించుకోవడంలేదు. దీంతో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికైనా అధికారులు బోర్డులు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రత్యేక నిఘాను పెట్టాలని పలువురు సూచిస్తున్నారు.



ఐడీపీఎల్ చౌరస్తాలో ఫ్రీ లెఫ్ట్‌లో నిబంధనలు పాటించకుండా వెళ్తున్న వాహనాలు

ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద ప్రత్యేక నిఘా

కుత్బుల్లాపూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రధాన చౌరస్తాల్లోని ఫ్రీ లెఫ్ట్‌ల నిబంధనలు పాటించని వాహనదారులపై బుధవారం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా చేపట్టారు. ఇందులో భాగంగా ఐడీపీఎల్ చౌరస్తాలో బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు నిఘా వేయగా బాలానగర్, ఆదర్శనగర్ నుంచి జగద్గిరిగుట్ట వైపు ఫ్రీ లెఫ్ట్ వద్ద నిబంధనలు పాటించకుండా వెళ్తున్నట్లు గ్రహించారు. ప్రతి వాహనదారుడి చిత్రాలను ఫొటోలో బంధించిన పోలీసులు వారికి త్వరలోనే జరిమానా వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి



శిథిలమైన రోడ్డు

కుత్బుల్లాపూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో బొడ్రాయి రోడ్డు శిథిలావస్థకు చేరుకుంది. అలాగే ప్రభుత్వ పాఠశాల నుంచి చంద్రానగర్ వైపు వెళ్లే రోడ్డులో మురుగు నీరు నిలిచి రోడ్డంతా శిథిలమైంది. దీంతో వాహనదారులు, పాదచారులు అదుపుతప్పి పడిపోతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. అదేవిధంగా బొడ్రాయి, పెంచల్‌రెడ్డి విగ్రహం సమీపంలోనూ ఇదే పరిస్థితి. సంబంధిత అధికారులు స్పందించి కొత్త రోడ్డు వేయాలని, లేదంటే మరమ్మతులైనా చేసి ప్రమాదాలను అరికట్టాలని భగత్‌సింగ్‌నగర్ వాసులు కోరుతున్నారు.



ఫ్లెక్సీ ఫ్రేమ్‌లను కట్టుకుని వెళ్తున్న ఆటో

ప్రమాదమని తెలిసినా.. ఫ్లెక్సీ బోర్డుల తరలింపు

కుత్బుల్లాపూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఆటోవాలాల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఆటోల్లో ప్రయాణికులను మాత్రమే తీసుకెళ్లాలి. కానీ కొంతమంది అత్యాశతో ఇనుప చువ్వలు, రేకులు, తదితర సామగ్రిని తరలిస్తున్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ సుచిత్ర చౌరస్తా నుంచి కొంపల్లి వెళ్లే దారిలో ఓ ఆటో డ్రైవర్ ఆటోలో ఫ్లెక్సీలకు సంబంధించిన ఫ్రేమ్‌లను తీసుకెళ్లడం ఆంధ్రజ్యోతి కెమెరాలో బంధించింది. దీంతో పక్కన వెళ్తున్న వాహనదారులకు ప్రమాదం వాటిల్లుతుందని తెలిసినా ఈవిధంగా ఆటోలకు కట్టుకుని వెళ్లడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

15నుంచి ఎల్‌ఆర్‌ఎస్ ప్లాట్ల పరిశీలన

వెంటనే రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్ల జారీ

దుండిగల్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం 15,003 వేల దరఖాస్తులు ఉన్నాయి. వీటిలో 7,003 మంది మాత్రమే రెగ్యులైజేషన్‌కు ఫీజు చెల్లించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుదారులు ఫీజులు చెల్లిస్తున్నారు. దాని రశీదు ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకొనే పరిస్థితులు నెలకొన్నాయి. రెగ్యులైజర్ అయినట్లుగా ఏ ఒక్కరికి కూడా ఫైనల్ ప్రొసెసింగ్ లెటర్ ఇప్పటివరకు అందలేదు. దీంతో డబ్బులు చెల్లించినవారు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్లాట్ రెగ్యులైజర్ అయినట్లుగా ప్రాసెస్ ప్రకారం ఏమాత్రం సమాచారం రావడం లేదని దరఖాస్తుదారులు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్‌లైన్ పేమెంట్ తర్వాత మున్సిపల్ అధికారులు నేరుగా ప్లాటు వద్దకు వెళ్లి పరిశీలన చేసిన తర్వాతనే ఎల్‌ఆర్‌ఎస్ ప్రొసీడింగ్ సరిచేయాల్సి ఉంటుంది. ఒకవేళ ప్లాటు వద్ద రిజెక్ట్ అయితే దరఖాస్తుదారుడు చెల్లించిన నగదులో పది శాతం కట్ చేసి మిగతా డబ్బులను నేరుగా దరఖాస్తుదారుడి ఖాతాలోకి పంపుతామనే నిబంధనలు కూడా ఉన్నాయి. అయితే కొందరు ఈ పది శాతం కటింగ్ అవుతుంది కదా అనే ఉద్దేశంతో రెగ్యులరైజ్ చేసుకునేందుకు వెనుకంజ వేస్తున్నట్లుగా తెలుస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌కు అవకాశం కల్పించినప్పుడు ముందుగానే ప్లాటునే పరిశీలించి అన్నిసరిగా ఉంటేనే ఫీజు విధిస్తే బాగుండేదనే విషయాన్ని కూడా స్థానికులు కోరుతున్నారు. దుండిగల్ మున్సిపాలిటీలో 15 వేలకు పైగా దరఖాస్తులు వచ్చినా ఇప్పటివరకు పెద్దగా స్పందించకపోవడం ముఖ్యకారణం. ఒకేసారి ఆన్‌లైన్‌లో పేమెంట్ చేయడం, అధికారులు వచ్చి ప్లాటును పరిశీలించడం వంటి విషయాలను పక్కనపెడితే నేరుగా ప్లాటు వద్దకే వచ్చి ఓకే చేస్తే బాగుంటుందని పలువురు దరఖాస్తుదారులు అధికారులను కోరుతున్నారు. కానీ అధికారుల వద్ద కూడా సరైన సమాధానం లేదు. అందుకే ఎల్‌ఆర్‌ఎస్‌కు ప్రజలు ముందుకు రావడానికి కొద్దిగా ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది.



రెగ్యులరైజ్ చేసుకోవాలి



దుండిగల్ మున్సిపాలిటీలో మొత్తం ఎల్‌ఆర్‌ఎస్ కోసం 15,003 దరఖాస్తులు వచ్చాయి. 25 శాతం రాయితీతో చెల్లింపు చేయడానికి చాలామంది సిద్ధంగానే ఉన్నారు. కాకపోతే రెగ్యులరైజ్ సర్టిఫికెట్ వస్తుందా..లేదా..? అనే అనుమానాలు వారిని పీడిస్తున్నాయి. ఎలాంటి అనుమానాలు పడాల్సిన అవసరంలేదు. పేమెంట్ చేసిన వారికి ఈ నెల 15వ తేదీ నుంచి ప్లాట్లను పరిశీలన చేసి రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్లను జారీ చేస్తామని కమిషనర్ వెల్లడించారు. లేఅవుట్‌లో పొరపాట్లు, డబుల్ లేఅవుట్‌లో కొనుగోలు చేసినవారు, కోర్టు కేసులున్నా.. దరఖాస్తులను తిరస్కరణకు గురవుతాయి. నిబంధనల ప్రకారం ఒకవేళ ఇప్పటికే పేమెంట్ చేసి ఉంటే అందులో 10 శాతం కట్ చేసి మిగతా నగదును దరఖాస్తుదారుడికి పంపిస్తారు. కాబట్టి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారంతా మార్చి 31 లోపు రెగ్యులరైజ్ కోసం ఆన్‌లైన్‌లో ఫీజులు చెల్లించి ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని కమిషనర్ కోరారు.

- వెంకటేశ్వర నాయక్, దుండిగల్ కమిషనర్



రోడ్డు మధ్యలో విరిగిపోయిన ప్లాస్టిక్ డివైడర్

రోడ్డు మధ్యలో ప్లాస్టిక్ పోల్స్ ఏర్పాటుచేయాలి

గాజులరామారం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం నుంచి గాజులరామారం గ్రామం చిత్తారమ్మదేవి టెంపుల్ వరకు రోడ్డు మధ్యలో అధికారులు ప్లాస్టిక్ డివైడర్స్ ఏర్పాటు చేశారు. వాహనదారులు వేగంగా వచ్చి పోల్స్‌ను ఢీకొట్టడంతో విరిగిపోయాయి. దీంతో వాహనదారులు నిబంధనల ప్రకారం వెళ్లకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన డివైడర్‌లను ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

పేట్‌బషీరాబాద్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి వార్షిక పరీక్షలు పది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. పరీక్షా కేంద్రాల వద్ద వసతులు కల్పన ఉన్న పాఠశాలలను ఎంపిక చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత దిశగా ఉపాధ్యాయులు, విద్యాధికారులు చర్యలు చేపట్టారు. బాచుపల్లి, కుత్బుల్లాపూర్, గండిమైసమ్మ దుండిగల్ మండలాల్లో పదవ తరగతి విద్యార్థులు 12,672మంది ఉన్నారు. అందులో సుమారుగా 2వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. విద్యాశాఖ అధికారులు 53 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశారు. ఒక్కో కేంద్రంలో 220 నుంచి 240మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. బెంచీకి ఇద్దరు చొప్పున తరగతి గదిలో ఉండే 12 బెంచీల్లో 24మంది పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో కేంద్రానికి ఒకరు చొప్పున 53మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 53 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు, 18 మంది పోలీస్ కస్టోడియల్స్‌ను నియమించారు. ఒక కేంద్రానికి 14 మంది చొప్పున మొత్తం 742 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అన్ని పరీక్షా కేంద్రాలు నిఘా నీడలో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షా కేంద్రాల్లో మంచి నీరు, గది వెలుతురు, విశాలంగా ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పది నిమిషాల ముందుగానే చేరుకోవాలని సూచించారు.



ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

ఒత్తిడికి గురికావద్దు

విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ప్రశ్నాపత్రాలను పరిశీలించి ముందుగా తెలిసిన జవాబులను ఆన్సర్ షీట్‌లో గుండ్రంగా రాయాలి. పరీక్షలు రాసేటపుడు ఒత్తిడికి గురికాకుండా ఉండాలి. గత నాలుగు నెలల నుంచి పదవ తరగతి విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణను ఉపాధ్యాయులు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులను ఏర్పాటుచేశాం.

- ఎంఈఓ కుత్బుల్లాపూర్ : జెమినీ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అవినాష్ మహంతి

హాస్టల్స్‌లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాల నిర్వహణలో భద్రతతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిర్వాహకులు ప్రాధాన్యతనివ్వాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. బుధవారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో హాస్టల్స్ నిర్వాహకులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. వసతి గృహాల ప్రాంగణాల్లో భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాలతో పాటు అగ్నిమాపక భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలో సుమారు 4 వేల వరకు ప్రైవేట్ హాస్టల్స్ ఉన్నాయని, వాటి నిర్వాహకులందరూ ప్రభుత్వ నిబంధనలు, పోలీసుల సూచనలకు అనుగుణంగా నిర్వహణ ఉండేలా చూసుకోవాలన్నారు. రెండు దశాబ్దాలుగా సైబరాబాద్ ప్రాంతం ఐటీ రంగానికి ప్రధాన కేంద్రంగా మారిందన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడ ఎక్కువగా నివాసం ఉంటున్నారన్నారు. సమావేశానికి 225 మంది హాస్టల్స్ నిర్వాహకులు హాజరుకాగా, వీరికి ముఖ్యంగా రికార్డులను సమగ్రంగా నిర్వహించడంతో పాటు గుర్తింపు పత్రాలను, ఇతర వివరాలను తీసుకున్న తర్వాతే అడ్మిషన్లు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావ్ భూపాల్, ఎస్‌సీఎస్ ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ మమత, బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, మాదాపూర్ డీసీపీ డాక్టర్ జి.వినీత్, ఎస్‌బీ డీసీపీ బి.సాయిశ్రీ, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణంతో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు గోడలు

సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాని పనులు

కుత్బుల్లాపూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం.. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా మారుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న అభివృద్ధి పనులు అక్కరకు రాకుండా పోతున్నాయని పలువురు తెలుపుతున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయానికి 150 మీటర్ల దూరంలో అంటే కుత్బుల్లాపూర్ గ్రామం వైపు వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండడంతో గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డును విస్తరించారు. అయితే మార్గమధ్యంలో హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతం నుంచి వచ్చే వరద నీరు కింది వైపున్న ముద్దాపురం కాలనీ మీదుగా నాలాలోకి వెళ్లేందుకు ఒక కల్వర్టు ఉంది. రోడ్డుతో పాటు కల్వర్టు విస్తరణ కోసం కూడా టెండర్లను పిలువగా కాంట్రాక్టర్లు టెండర్లను దక్కించుకున్నారు. రోడ్డు విస్తరణ పూర్తి చేసిన అధికారులు కల్వర్టు వెడల్పు పనులను కూడా చేపట్టి సైడ గోడలను నిర్మించే వరకు పట్టించుకున్నారు. అయితే ఇరుకుగా ఉన్న సమయంలో పాత కల్వర్టు గోడలను మాత్రం తొలగించలేదు. సంవత్సరాల తరబడి ఆ దిమ్మెలను తొలగించకపోవడంతో చేసేదేమీ లేక అదే రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఒకవేల ఎవరైనా రోడ్డు గురించి తెలియని వారు ఈ రోడ్డు మీదుగా వస్తే ఆ పాద గోడ దిమ్మెలను ఢీకొనాల్సిందే. పిలిస్తే పలికేంత దూరంలో కార్యాలయానికి ప్రతిరోజు హాజరయ్యే ఇంజినీరింగ్ అధికారులు ఈ సమస్య ఎందుకు కన్పించడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా రాత్రి సమయంలో ఆ గోడలను ఢీకొని మృతి చెందితే ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదరులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ కల్వర్టు దిమ్మెలను తొలగించి అందుబాటులోకి తేవాలని వాహనదారులు కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న కల్వర్టు, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం సమీపంలో ప్రమాదకరంగా కల్వర్టు గోడలు

కళాశాలల మధ్య అవగాహన ఒప్పందం

నిజాంపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : థాయ్‌లాండ్ దేశానికి చెందిన విద్యాసంస్థ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల ఒక పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఇరు కళాశాలలకు చెందిన విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, బోధన పద్ధతులను తెలుసుకునే అవకాశం కలుగుతుందని కళాశాల వర్గాలు తెలిపాయి. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో వీజేఐఎం డైరెక్టర్ భరత్ భూషణ్‌సింగ్, డీన్ డా.రవినాథ్, థాయ్‌లాండ్ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సభ్యులు డా.నితిన్. కె.త్రిపాఠి, ఎం.రణధీర్‌రెడ్డిలు ఒప్పందంపై సంతకాలు చేసుకున్నారు.



ఇరు దేశాల కళాశాలల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు

సామాజిక సేవలకు డాక్టరేట్ ప్రదానం

షాపూర్‌నగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : సమాజ సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సామాజికవేత్త బుడల అమర్‌బాబుకు డాక్టరేట్ లభించింది. కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన అమర్‌బాబుకు అమెరికాలోని గాడ్‌హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమి ఈ నెల 10న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఆయనకు డాక్టరేట్ పట్టాను అందజేశారు.

జీవం ఉట్టిపడేలా..

చిత్రలేఖనంలో అరుణ్‌కుమార్‌ది అందెవేసిన చెయ్యి

షాపూర్‌నగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కృషి ఉంటే మనుషులు రుషులవుతారు అని ఓ కవి రాసిన విధంగా సజీవ చిత్రాలు వేయడంలో అరుణ్‌కుమార్ అందెవేసిన చేయి. ఆయన కుంచె నుంచి చేజారిన చిత్రాలకు మార్కెట్‌లో మంచి గుర్తింపు ఉంది. ఎందరో సినీ దిగ్గజాలతో సెహభాష్ అనిపించుకొన్నారు. ఎన్నో ఆర్ట్ గ్యాలరీ ఎగ్జిబిషన్లలో చిత్రాలు ప్రదర్శించారు. పలురకాల ఆయిల్ పెయింటింగ్‌లు, చారిత్రాత్మక కట్టడాలు, శిల్పాలు, దేశ నాయకులు, ప్రకృతి అందాలు, పాపికొండల్లో నివసించే ట్రైబల్స్ అన్ని రకాల సజీవ చిత్రాలు వేయడంలో దిట్ట. మనుషుల చిత్రాలు వేయడంలో ఆయన చేయి తిరిగిన సవ్యసాచి. చిన్నప్పటి నుంచి కళపై ఉన్న మక్కువతో సొంత ఆసక్తితో సెల్ఫ్ థాట్ ఆర్టిస్ట్‌గా ప్రాచుర్యం పొందారు.

కాకినాడ నుంచి హైదరాబాద్..

ఏపీలోని ఈస్ట్ గోదావరి జిల్లా కాకినాడలో 1952లో జన్మించారు. హైదరాబాద్‌కు వలస వచ్చి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం హెచ్‌ఏఎల్‌కాలనీలో స్థిరపడ్డారు. 2012వరకు విధులు నిర్వహించి పదవీ విరమణ చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆయన ఆర్ట్‌పై మక్కువతో ఎన్నో చిత్రాలకు ప్రతిరూపం ఇచ్చారు.



పాపికొండల్లో నివసించే ట్రైబల్స్ చిత్రాలు



ఆయిల్ పెయింట్ వెయ్యి స్తంభాల గుడి పిల్లర్

పాల్గొన్న ఎగ్జిబిషన్లు

సోలో విభాగంలో జనవరి 2003 నవంబరులో ఢిల్లీ ప్రగతి మైదానంలో జరిగిన ఇండియన్ ఇంటర్‌నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. గ్రూప్ విభాగంలో 2004, 2005లో హైదరాబాద్‌లో జరిగిన స్కైబ్లి ఆర్ట్‌షో స్టేట్ గ్యాలరీలో పాల్గొన్నారు. 2006-2008ల్లో జరిగిన ఫెయిర్ ఎలిమెంట్స్ స్టేట్ గ్యాలరీ మాదాపూర్, 2008 కర్ణాటకలో జరిగిన చిత్రకళ పరిషత్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ వారు నిర్వహించిన నేషనల్ ఆర్ట్ కాంపిటేషన్ గ్రౌండ్‌లో జరిగింది. రానున్న కాలంలో అరుణ్‌కుమార్ మరిన్ని కళాకండాలను గీయాలని, అవార్డులు అందుకోవాలని ఆశిద్దాం.



అందుకొన్న సత్కారాలు

ఆయన వేసిన కళాకండాలను చూసి ప్రముఖులు సన్మానించారు. 1997లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. సినీగేయ రచయిత, ప్రముఖ కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి, తెలుగు అధికారభాష సంఘం అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్‌తో సన్మానాలు అందుకొన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, సినీహీరో అక్కినేని నాగేశ్వరావు, దర్శకులు కె. విశ్వనాథ్‌కు పెయింటింగ్‌లు వేసి అందజేశారు.



అక్కినేని నాగేశ్వరావుకు తను వేసిన పెయింటింగ్ అందిస్తున్న అరుణ్‌కుమార్

క్రైమ్ సమాచారం

వేర్వేరు ఘటనల్లో నలుగురి మృతి

పేట్ బషీరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : రెండవ అంతస్తు పైన పని చేస్తున్న మేస్త్రీ ప్రమాదవశాత్తు కిందపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ ఎస్సై సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన భవన్ రజాక్(40) బతుకుదెరువు కోసం వలస వచ్చి కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో కొత్తగా నిర్మిస్తున్న అమృత ప్రాజెక్ట్‌లో మేస్త్రిగా పనిచేస్తూ అందులోనే నివాసముంటున్నాడు. ఈ నెల 11న రెండవ అంతస్తులో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో తలకు, ముక్కుకు బలమైన గాయాలై రక్తస్రావమైంది. తోటి కార్మికులు సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య పేట్ బషీరాబాద్ పోలీసులకు అమృత ప్రాజెక్ట్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే నా భర్త చనిపోయాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

అతిగా కల్లు తాగి వృద్ధుడు..

పేట్ బషీరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): భిక్షాటన చేసే ఓ వృద్ధుడు కల్లుకు బానిసై మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా కొడిపల్లికి చెందిన నూనె నర్సింహులు(55) బతుకుదెరువు కోసం వలస వచ్చి కుత్బుల్లాపూర్ సుభాష్‌నగర్‌లో భిక్షాటన చేస్తూ నివసించేవాడు. భార్య చనిపోగా ఒక కుమారుడు(7) ఉన్నాడు. నర్సింహులుకు వయసు పైబడటంతో కుమారుడుతోనూ భిక్షాటన చేయిస్తున్నాడు. కుమారుడు తెచ్చిన డబ్బుతో నిత్యం కల్లు సేవించడం, అక్కడక్కడ పడుకుని నిద్రపోవడం జరుగుతుండేది. బుధవారం ఉదయం సుభాష్‌నగర్‌లోనే రోడ్డుపై పడుకుని లేవకపోవడంతో స్థానికులు గమనించగా మృతి చెందినట్లు గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించారు. దీంతో ఏకాకిగా మారిన కుమారుడిని అల్వాల్‌లోని చైల్డ్ హోమ్‌కు పోలీసులు తరలించారు.

● రోడ్డు ప్రమాదంలో యువకుడు..

దుండిగల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మహారాష్ట్ర షైరాహోటోలక్ జిల్లా నిఘడి గ్రామానికి చెందిన జైశ్వాల్(22) బతుకుదెరువు కోసం 4 నెలల క్రితం దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లంపేటకు వచ్చి బీసీ కాలనీలో అతడి పెద్దన్న కుమారుడి గదిలో ఉంటూ డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి గం.12:30 లకు యాక్టివాపై మల్లంపేట నుంచి కేవీఆర్ వ్యాలీకి వెళ్తున్నాడు. పోచమ్మ ఆలయ సమీపంలోకి రాగానే ఓ లారీ అదుపుతప్పి వెనక నుంచి జైశ్వాల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. జూశ్వాల్ మృతికి కారణమైన లారీ డ్రైవర్‌ను అరెస్ట్ చేయాలని మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

● డివైడర్‌ను ఢీకొని డీసీఎం డ్రైవర్..

గాజులరామారం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వాటర్ ట్యాంకర్ డ్రైవర్ అతి వేగంగా వెళ్తూ డివైడర్‌ను ఢీకొని కింద పడి తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా సంపటరావుపల్లికి చెందిన కె.ఈశ్వర్(39) ఉపాధి కోసం సంవత్సరం క్రితం నగరానికి వలస వచ్చి ఎల్లమ్మబండలో భార్యతో కలిసి ఉంటూ వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గాజులరామారం నుంచి కైసర్‌నగర్‌కు బుధవారం తెల్లవారుజామున వాటర్ ట్యాంకర్‌ను వెళ్తున్నాడు. ఈ క్రమంలో మార్గమధ్యంలోని రాధాకృష్ణ గుడి సమీపంలో రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు. దీంతో ఈశ్వర్ కిందపడగా అతనిపై వాటర్ ట్యాంకర్ పడటంతో తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించారు.